www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 21 | జనవరి | 2025
పేజీలు 8

## పట్టణాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తా




-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

-అతికొద్ది వ్యవధిలోనే రూ.8.37 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

2 లో

# పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

-నేటి నుంచి గ్రామ సభలు
-పూర్తయిన సర్వేలు
-పేదరికానికి పని దినాలు ప్రామాణికమా..?
-రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు





**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగు పథకాలను అమలు చేయనుంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డులు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ పథకాలకు సంబంధించి లబ్దిదారుల ఎంపికకు చేపట్టిన సర్వే పూర్తయింది. ఈ సర్వే ఆధారంగా ఎంపిక చేసిన లబ్దిదారుల జాబితాను గ్రామసభల్లో బహిర్గత పరిచి గ్రామసభ ఆమోదం తీసుకుంటారు. అర్హత కలిగిన వారు లబ్దిదారులుగా ఎంపిక కాకపోతే గ్రామసభలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు గ్రామసభలు నిర్వహించనున్నారు. ఈనెల 21, 22, 23 తేదీలలో వివిధ సమయాల్లో జరిగే గ్రామసభలకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు నేతృత్వం వహించనుండగా ప్రత్యేకాధికారులు లబ్దిదారుల ఎంపికలో కీలక భూమిక పోషించనున్నారు. లబ్దిదారుల ఎంపికకు సంబంధించి సర్వేలే ప్రామాణికం కానున్నాయి.

**రైతు భరోసా...**

జనవరి 26 నుంచి రైతు భరోసా పథకాన్ని అమలు చేయనున్నారు. భరోసా అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అన్ని కోణాల్లో

మిగతా 2లో..

## ఓవర్ లోడ్.. రైట్ రైట్..!

అధిక లోడులో వెళ్తున్నా పట్టించుకోని అధికారులు





2 లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు





-లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ
-సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

2 లో

## ఇందిరమ్మ.. కరుణించమ్మా..!





- ఓ అభాగ్యురాలి వేడుకోలు
- మొండిగోడల్లోనే జీవనం
- రెక్కాడితేనే గాని డొక్కాడని వైనం
- అసంపూర్తిగా మిగిలిన గత ఇందిరమ్మ ఇళ్లు
- ఆదుకోవాలంటూ వేడుకోలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఇందిరమ్మా ఇప్పుడైనా మమ్ము కరిణించమ్మా అంటూ ఓ అభాగ్యురాలు వేడుకొంటోంది. రెక్కాడితేనే గాని డొక్కాడని ఆడ కూతురు బ్రతుకు మొండి గొడల్లోనే సాగుపోతోంది. నా అనే వారు, పట్టించుకునే నాధుడు లేక ఉదయం వేళల్లో ఒక హోటళ్లో, సాయంత్రం పూట బజ్జీల బండి వద్ద ప్లేట్లు కడుగుకుంటూ వచ్చిన దానితో జీవనం సాగుస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఇందిరమ్మ ఇళ్లు మంజూరై మొండిగోడలతో నిలిచిపోవడంతో కట్టుకునే స్థోమత లేక దిక్కుతోచని స్థితిలో ఉంది. భద్రాచలం పట్టణంలోని డా.ఆర్ నాగేశ్వరరావు స్ట్రీట్‌లో గల 13331/1 ఇంటి నెంబర్లో వర్కా ఎలిజబెత్ రాణి అనే ఓ మహిళ విదవరాలైన తన చెల్లతో పాటు ముగ్గురు ఆడ పిల్లలను పెట్టుకుని జీవనం సాగిస్తోంది. జన్మనిచ్చిన తల్లిదండ్రులు కాలం చేయంగా కట్టుకున్న భర్త వ్యసనాలకు బానిసై

మిగతా 2లో..

# పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

(మొదటిపేజీ తరువాయి)

కసరత్తు చేసిన తర్వాత సాగుకు అనుకూలమైన భూమికి రైతు భరోసాను వర్తింపజేయనుంది. ఇందుకు సంబంధించి రెవెన్యూ గ్రామాల వారీగా వ్యవసాయ అధికారులు సర్వే చేసి రైతుభరోసా లబ్దిదారుల జాబితా సిద్ధం చేశారు. ఆ జాబితా గ్రామసభలో చదివి వినిపిస్తారు. అభ్యంతరాలను స్వీకరించి తుది జాబితాను సిద్ధం చేస్తారు. భూమికి పరిమితి లేకుండా సాగు చేస్తున్న భూమికి ఎకరాకు రూ. 12వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా...**

భూమి లేని నిరుపేదల ఖాతాల్లో ఏడాదికి రూ. 12వేల చొప్పున రెండు దఫాలుగా జమ చేయనున్నారు. ప్రభుత్వ లక్ష్యం గొప్పదే అయినా పథకం లబ్దిదారుల ఎంపికకు తీసుకున్న నిబంధనలు సరికావని పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదరికానికి జాతీయ ఉపాధి హామీ పనులు కొలబద్ద కాదని ఆర్థికస్థితి గతుల ఆధారంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరుతున్నారు. రోజు కూలీ డబ్బులు వస్తే తప్ప పూట గడవని నిరుపేదలు జాతీయ ఉపాధి హామీ పథకానికి వెళ్లటం లేదు. కూలీ గిట్టుబాటు కాకపోవడం, కూలీ డబ్బులు సకాలంలో రాకపోవడం, నిరుపేద వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనుల పట్ల ఉత్సుకత ప్రదర్శించ లేదు. జాతీయ ఉపాధి హామీ పథకంలో ఏడాదికి 20 రోజులు పనిచేస్తేనే నిరుపేదలు వారికే పథకాన్ని వర్తింపజేస్తామన్న విధానం అర్థం లేనిది. భూమి, ఇతర ఆదాయ మార్గాలు లేకుండా కేవలం కూలీపై ఆధారపడి జీవించే వారికి వర్తింపజేయాలని పేదలు డిమాండ్ చేస్తున్నారు. 20 రోజుల పని దినాల మాటున లబ్దిదారుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్న విమర్శ వ్యక్తమవుతుంది.

**ఇందిరమ్మ ఇండ్లు ...**

సొంత స్థలాల్లో ఇండ్లు నిర్మించుకుంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది. ప్రతి నియోజక వర్గంలోనూ ఏడాదికి 3,500 ఇండ్ల చొప్పున తొలి ఏడాదిలో రాష్ట్ర వ్యాప్తంగా 4,16,500 ఇండ్లను నిర్మించనున్నారు. నిరుపేదలను తొలి దశలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులుగా ఎంపిక చేయనున్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రశంసనీయమే అయినా గ్రామస్థాయిలో రాజకీయ జోక్యంతో పథకం పేదల దరిచేరే అవకాశం లేకుండాపోయే ప్రమాదం ఉందని పేదలు ఆందోళన చెందుతున్నారు. రాజకీయ జోక్యాన్ని నివారించి పేదలకు లబ్ధిచేకూరేలా ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలని కోరుతున్నారు.

**నూతన రేషన్ కార్డులు...**

నూతన రేషన్‌కార్డులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసించక తప్పదు. దశాబ్ద కాలానికి పైగా రాష్ట్రంలో రేషన్ కార్డులు జారీ చేయలేదు. పెళ్లిళ్లు అయి వేరు కాపురాలు పెట్టిన రేషన్‌కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగినప్పటికీ రేషన్‌కార్డులో నమోదు చేయించుకునే అవకాశం రాలేదు. ఇప్పుడు ఈ రెండింటికి రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. అర్హతలు కలిగిన వారికి నూతనంగా రేషన్‌కార్డులను జారీ చేయనున్నారు. అయితే ప్రజాపాలనలో రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకోగా సర్వేలో ఆ దరఖాస్తులు వెలుగుచూడలేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రతిష్టాత్మక పథకాలకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిర్వహించి అసలైన అర్హులకు లబ్దిచేకురేలా జాబితాను రూపొందించాలని కోరుతున్నారు.

# ఇందిరమ్మ.. కరుణించమ్మా..!

(మొదటిపేజీ తరువాయి)



పిల్లలు పుట్టిన తర్వాత వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో బిడ్డలను చాదుకునేందుకు నానా తంటాలు పుడుతోంది. 2009లో అప్పటి స్థానిక ఎంఎల్‌ఏ కుంజా సత్యవతి స్వయంగా వారి ఇంటి పరిస్థితిని గమనించి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేశారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ అప్పటి వరకు ఉంటున్న తాటాకుల ఇంటిని తీసేకి దాని స్థానంలో ప్రభుత్వ సహకారంతో ఇందిరమ్మ ఇంటిని మొదలు పెట్టింది. పునాదులు వేసిన, కొంత వరకు గోడలు లేపింది. ఇందుకు గానూ ప్రభుత్వం నుండి రూ.14 వేల వరకు బిల్లు కూడా ఇచ్చారు. ఆ తర్వాత స్వరాష్ట్ర ఆకాంక్ష, అల్లర్లు ప్రారంభం కావడం తెలంగాణ ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ అధికారంలోనికి రావడంతో అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్లను పూర్తిగా వదిలేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లు అంటూ బిఆర్ఎస్ ప్రభుత్వం మొండిగోడలతో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను గాలికివదిలేసింది. దీంతో చేసేది లేక ఆ అభాగ్యురాలు అప్పు సప్పులు చేసి మొండి గోడలపైనే అతి పలుచని స్లాబ్ వేసుకుంది. ఆ ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు తీరేందుకే సుమారు ఐదేళ్లు పట్టినట్లు ఆమె చెబుతోంది. ప్రస్తుతం ఆ ఇంటి గోడలకు ఎలాంటి ప్లాస్టింగ్ కానీ, ఇతర సదుపాయాలు గానీ లేవంటే అతిశయోక్తి కాదు. అదే ఇంట్లో ఆడ పిల్లలను పెట్టుకుని బ్రతుకు జీవుడా అంటూ కాలం వెల్లదీస్తోంది. ఇప్పుడు అధికారం లోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు మేలు చేసేందుకు ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో భాగంగా చెప్పిందని, అసంపూర్తిగా మిగిలిన పోయిన అభాగ్యురాలైన తన ఇంటిని అధికారులు స్వయంగా పరిశీలించి ఆడ పిల్లలతో జీవనం సాగిస్తున్న తనకు న్యాయంచేయాలని కోరుతోంది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలనలో ఇంటి కోసం ఎలాంటి దరఖాస్తు చేసుకోలేదని, తన తప్పిదాన్ని మన్నించి అధికారులు నేటి నుండి జరిగే గ్రామసభల ద్వారా తనను ఆదుకోవాలని వేడుకుంటోంది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం నగరంలోని 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్న తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలు సర్వే బృందాలు సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. తప్పిదాలకు తావులేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటికి సంబంధించి దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే ప్రక్రియ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు, విడతలుగా అర్హులైన ప్రతి ఒక్కరికీ స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతు భరోసా క్రింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. వివిధ శాఖల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఇచ్చిన మైనింగ్ లీజు, లేఅవుట్ అనుమతులు, ఇటుక బట్టిల, మట్టి తోలకం, నాలా కన్వర్షన్ తదితర అనుమతులు క్రాస్ చెక్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలన్నారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికీ నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులందరికీ నూతన రేషన్‌కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. జాబితాలో తమ పేరు లేదని, తమ వద్దకు సర్వేకు రాలేదని ఆందోళన వద్దని ఇటువంటి వారు గ్రామ, వార్డు సభల్లో, ఎంపిడివో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాల్లో దరఖాస్తు చేయాలన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. లబ్దిదారుల ప్రాథమిక జాబితా సభల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అభ్యంతరాల స్వీకరణ, మిస్ అయిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో జి. నర్సింహారావు, అదనపు డిఆర్‌డివో నూరుద్దీన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, వార్డు ఆఫీసర్ అర్చన, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తా



**ప్రజాపక్షం/కొత్తగూడెంటౌన్:** కొత్తగూడెం పట్టణ సమగ్రాభివృద్ధికి, ప్రజలకు కనీస మౌళిక వసతుల కల్పనకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని పది వార్డుల్లో రూ.4.42కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న 31 అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడారు. ఈ నెల26న మున్సిపాల్ పాలకవర్గం పాలనాకాలం ముగుస్తుండటంతో వారి సేవలకు గుర్తింపు తెచ్చేందుకు ముమ్మరంగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నామని, వారం రోజుల వ్యవధిలోనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రైన్‌లు, వార్డు ప్రధాన రహదారులు, కమ్యూనిటీహాళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, ఎంపర్‌మెంట్ సెంటర్లు, కమ్యూనిటీ హాళ్ళు నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, ప్రధాన రహదారిలో పార్కింగ్ స్థలాల, సెంట్రల్ లైటింగ్, సిఇ కెమెరాల ఏర్పాట్లపై చర్యలు చేపట్టాలని, త్వరలో నగరంగా ఆవిష్కరించబడుతున్న కొత్తగూడెంను అభివృద్ధి, సౌకర్యాల కల్పనలో ప్రధాన నగరాల సరసన చేరుస్తామన్నారు. శంకుస్థాపన పూర్తయిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఎలాంటి అవినీతి జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, మున్సిపాల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, తహశీల్దార్ పుల్లయ్య, మున్సిపాల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి, డిఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, అనిల్, పరమేష్‌యాదవ్, లక్ష్మణ్, నేరెళ్ళ సమైక్య, కోలాపురి ధర్మరాజు, కె.సుజాత, భీమా శ్రీవల్లి, బండి నర్సింహారావు, దుర్గ, భూక్యా శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, జి.వీరస్వామి, కందుల భాస్కర్, మునిగడప వెంకటేశ్వరరావు, పిడుగు శ్రీనివాస్, ముదెత్తుల శ్రీనివాస్, విజయ్, పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, యూసుఫ్, ఫహీమ్, సుధాకర్, జహీర్, వుల్లోజు వెంకట్, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ఓవర్ లోడ్.. రైట్ రైట్..!

**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్ :** జిల్లాలో రహదారులపై ఓవర్ లోడ్‌తో వెళ్తున్న లారీలు కనిపించడం సర్వసాధారణం అయిపోయింది. పాల్వంచలో కేటీపీఎస్ యాష్ బూడిద రవాణా అంశంతో ఈ ఓవర్ లోడ్ల విషయం మరోసారి తెరపైకి వచ్చింది. అధిక బరువు ఉన్న కూడా పెద్ద పెద్ద టిప్పర్లతో బూడిదను నిత్యం రవాణా చేస్తున్నారు. ఇక నిబంధనలు ఏమాత్రం పట్టించుకోకుండా అడ్డగోలు సంపాదనకు తెరతీస్తున్నారు. రోజుకు దాదాపు పదుల సంఖ్యలో భారీ వాహనాలు జిల్లాలోని వివిధ మార్గాల్లో వెళుతున్నాయి. కానీ ఆర్టీఏ అధికారులు ఇటు విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ అధిరారులు మాత్రం నామామాత్రపు తనిఖీలు చేస్తూ మిగతా వాటిని అసలు పట్టించుకోవడం లేదు. ఒకవేళ ఎవరైనా నిజాయితీ గల అధికారి కేసులు నమోదు చేసిన తిగిరి పెద్దల ఒత్తిడితో నిమిషాల్లోనే ఆ వాహనాలు బయటికి వచ్చేస్తున్నాయి. జరిమానాల ద్వారా కనీసం కోట్ల ఆదాయం వచ్చేది. ఈ మధ్య కాలంలో కేసులు నమోదు కాకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక వివిధ శాఖలను సమన్వయం చేసుకొని కఠినంగా వ్యవహరించాల్సిన అధికారుల సైతం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇక నిర్దేశించిన లోడు కంటే ఎక్కువగా బరువు ఉన్న టిప్పర్ల పై కూడా జరిమానా విధించాల్సి ఉంటుంది. ఆరు టైర్ల టిప్పర్‌కి 16,200కిలోలు, పది టైర్ల టిప్పర్‌కి 24,500కిలోలు, 12టైర్ల టిప్పర్‌కి 36,000కిలోలకు మించ కూడని మెటీరియల్ మాత్రమే తీసుకెళ్లాలి.

**అధిక లోడులో వెళ్తున్న పట్టించుకోని అధికారులు...**

నిర్దేశించిన లోడ్ కంటే 30శాతం నుండి40శాతం అధిక లోడ్‌తో వెళ్తున్న ఎవరూ పట్టించుకోవడం లేదనేది పాల్వంచలో ఓపెన్ సీక్రెట్ గా మారిపోయింది. ఇక ఈ మధ్య రోడ్డు మార్గాల్లో పలుమార్లు ఈ భారీ వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు కారణమయ్యాయి. పలువురు అమాయకుల సైతం ఈ వాహనాల కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ఈ వాహనాల వల్ల నిర్ణయించిన కాలానికి ముందే రోడ్లపై కంకర తేలి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. ఇక వర్షాకాలంలో వీటి కారణంగా ఏర్పడే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. అధిక బరువు వల్ల రోడ్ల నాణ్యత సైతం పూర్తి దెబ్బతింటుంది. ఎక్కువగా కొత్తగూడెం, ఖమ్మం, కోదాడ రోడ్డు మార్గాల్లో ప్రయాణిస్తున్న ఈ వాహనాలపై చెక్‌పోస్టులు పెడితే గానీ వీటి అక్రమ రవాణాకి అడ్డుకట్ట పడే అవకాశం లేదు. ఇప్పటికైనా బూడిద యాష్‌తో అధిక లోడ్‌తో రవాణా చేస్తున్న టిప్పర్లపై సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# గ్రామసభలను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో భాగంగా నిర్వహించనున్న గ్రామసభలను విజయవంతం చేయాలని తహశీల్దార్ కృష్ణప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామ సభలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పలు ప్రభుత్వ పథకాలపై నిర్వహించే గ్రామసభల్లో అర్హుల జాబితాను ప్రకటించటం జరుగుతుందని, అలాగే కొత్త దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు. 21, 22 తేదీల్లో జరిగే గ్రామ సభలకు ప్రజలందరూ హాజరు కావాలని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సభలు నిర్వహించేలా చర్యలు తీసకుంటున్నట్లు వివరించారు. ఈ సమావేవంలో ఎంపిడిఓ శివకుమార్, మండల ప్రత్యేకాధికారి ప్రదీప్‌కుమార్, ఎంపిఓ ప్రసాదరావు,ఎస్సై రాజు, ఎఓ శివరామప్రసాద్, ఈసి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనివ్వాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా।। పి. శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ముదిగొండ మండలంలో కొత్తగా నియమించబడిన రేషన్ డీలర్లకు కార్డులు విభజన చేయగా తమకు సంబంధించిన కార్డులకు సంబంధించి రేషన్ బియ్యం దూరం వెళ్లి తీసుకోవడం జరుగుతుందని తమకు ఇబ్బందిగా ఉందని సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు చేశారు. చింతకాని మండలం మత్కేపల్లి నామవరంకు చెందిన చిలక సైదులు తనకు సర్వే నెం.371, 383, 386/ఇ , 387/ఇ2, 388/ఇ2, 293ఎ, 297లోని భూమికి విలువ ధృవీకరణ పత్రం ఇవ్వాలని దరఖాస్తు చేశారు. మండల కేంద్రమైన వేంసూరుకు చెందిన బింగి సత్యనారాయణ తనకు సర్వే నెం.103/1/10లో గల భూమిని రెవెన్యూ అధికారులు పొరపాటున మరోకరి పేరున నమోదు చేసి పాసుపుస్తకం జారీ చేశారని విచారించి న్యాయం చేయాలని దరఖాస్తు చేశారు. ఖమ్మం నగరంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన ఓదెల వనిత తాను దివ్యాంగురాలినని తనకు రేషన్‌కార్డు, పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పోట్రు భారతమ్మ తన కుమారులు తన మూడెకరాల భూమి తీసుకుని తనను చూడకుండా వదిలేశారని తన పొలం తనకు ఇప్పించి న్యాయం చేయాలని దరఖాస్తు చేశారు. ఖమ్మంకు చెందిన ఎస్‌కె రహీం తాను పేదవాడినని అద్దె ఇంట్లో ఉంటున్నానని తనకు ఇందిరమ్మ ఇల్లు లేదా ఇంటి స్థలం ఇప్పించాలని దరఖాస్తు చేశారు. కొణిజర్ల మండలం గోపవరం గ్రామానికి చెందిన మార్కపుడి సుమలత తాను బిటెక్ చదువుకుని నిరుద్యోగిగా ఇంటి వద్ద ఉంటున్నానని అవుట్‌సోర్సింగ్‌లో ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేశారు. ఏన్కూరు మండలం గార్లొడ్డు గ్రామానికి చెందిన కె. సీత తనకు తల్లాడ మండలం గోపాలపేటలో సర్వే నెం.241/ఈ/1లో గల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి కొత్త పాసుపుస్తకం మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారత్నం ట్రస్టు సేవలు అభినందనీయం

## -ఉన్నత విద్యకు చేయూత ఆదర్శనీయం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతనందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు సేవలు ఆదర్శనీయం, అభినందనీయమని దానవాయిగూడెం కళాశాల ప్రిన్సిపాల్ తుమ్మల విజయ దుర్గ తెలిపారు. పివి నర్సింహారావు వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థిని మిద్దెపాక హారికకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు తరుపున ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం దానవాయిగూడెం స్థానిక సంక్షేమ గురుకుల కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ట్రస్టు ఛైర్మన్ పరిశ పుల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థిని హారికకు ప్రిన్సిపాల్ విజయదుర్గ చేతుల మీదుగా రూ. 20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ద్వారా ఛైర్మన్ పరిశ పుల్లయ్య అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని వాటిని పలువురు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ట్రస్టు ఛైర్మన్ పరిశ పుల్లయ్య మాట్లాడుతూ పేపర్‌బాయ్ నుండి సువిశాలమైన భారతదేశానికి రాష్ట్రపతిగా ఎన్నికైన దివంగత రాష్ట్రపతి ఎపిజే అబుల్‌కాలమ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వరంగల్ జిల్లా వర్థన్నపేట మండలం బండౌతాపురం గ్రామానికి చెందిన రాజు, సునీత దంపతుల ఆర్థిక స్థితి హారిక ఉన్నత విద్యకు ఆటంకం కాకూడదని ట్రస్టు తరుపున ఆర్థిక చేయూతనందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు షేక్ రేష్మాభాను, రంగారావు, మేఘన, భాస్కర్‌రావు, ఎల్లయ్య, సురేష్, ప్రవీణ, భాగ్యజ్యోతి, రమేష్, హారిక తండ్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతగల కమ్యూనిస్టు చేబ్రోలు లాలయ్య

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/చింతకాని :** సీపీఐ సీనియర్ నాయకులు ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన చేబ్రోలు లాలయ్య నిబ్బద్ధత గల కమ్యునిస్టు అని సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం లాలయ్య దశదినకర్మ ప్రొద్దుటూరులో జరిగింది. లాలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ లాలయ్య బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు.ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి లాలయ్య పాత్ర ఎనలేనిదన్నారు.లాలయ్య కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు పగిగిపల్లి ఏసు, మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు, ఐఎస్ఎఫ్‌ల్లా అధ్యక్షుడు ఇటికల రామకృష్ణ, నాయకులు పదిమల వెంకటనర్సయ్య, గ్రామశాఖ కార్యదర్శి తాళ్లపల్లి అజయ్, పుల్లా సాహెబ్, కాంగ్రెస్ నాయకలు కూరపాటి కిషోర్, మదుపల్లి భాస్కర్ , ప్రజాపక్షం ఉమ్మడి జిల్లా బ్యూరో ఇంచార్జ్ ఏనుగు వెంకటేశ్వరరావు , గ్రామ మాజీ సర్పంచ్ సొంటి యమున తదితరులు ఉన్నారు.

# విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట



**ప్రజాపక్షం/ మధిర రూరల్ ః** మండల పరిధిలోని చిలుకూరు, ఖమ్మంపాడు గ్రామాల్లో రైతులకు విద్యుత్ వినియోగించే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పొలాల్లోని మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరుగుకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సెక్షన్ ఎఇ ఎస్.మైథిలి, లైన్ ఇన్స్‌పెక్టర్ కృష్ణ, లైన్‌మెన్ వెంకటేశ్వరరావు, ఎఎల్ఎం నాగరాజు, ప్రకాశ్‌రావు, రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ః** ఖమ్మంరూరల్ మండలం వరంగల్‌క్రాస్‌రోడ్డులోని లెప్రసీ కాలనీకి చెందిన మరియమ్మకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.30 వేల చెక్కును సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి వద్దకు వెళ్లి లబ్ధిదారురాలికి సోమవారం అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సిఫారస్‌తో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంజూరయ్యింది. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెంపటి రాము, బూరెల రా ము, పేరాల శ్రీను, మల్లేష్, యువజన సంఘం నాయకులు మిరియాల నరుణ్‌తేజ్, అక్కినపల్లి దేవయ్య, రెబ్బగొండ్ల గోపి, పానమాకులు కృపాకర్, దైథా జెమ్స్, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# సీతారాంపురంలో ల్యాండ్ మార్కింగ్



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ః** ఖమ్మంరూరల్ మండలం కొండాపురంపంచాయతీపరిధిలోని సీతరాంపురం గ్రామంలో పేదలకు ఇంటి స్థలాల పంపిణీ కోసం ల్యాండ్‌ను సోమవారం పార్కింగ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు అక్కడి కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో సర్వేయర్ సతీష్‌రెడ్డి మార్కింగ్ చేశాడు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దండ్యాల వెంకటేశ్వరరాఉవ, నాగళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాలమహానాడు రాష్ట్ర నాయకుడు రామ్మూర్తిపై ఫిర్యాదు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ః** మాలమహానాడు రాష్ట్ర నాయకుడు పసుల రామ్మూర్తిపై ఎమ్మార్పిఎస్ నాయకులు ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్‌లో సిఐ ముష్క రాజుకి ఫిర్యాదు చేశారు. మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంఎస్‌పీ జాతీయ కమిటీ నాయకులు వంగూరి ఆనందరావు, మండల నాయకులు సిరిపురపు బొందయ్యమాదిగ, సురేష్‌మాదిగ, బొబ్బిళ్ల నాగరాజుమాదిగ, వెంకటేష్‌మాదిగ, కోరిపల్లి రవిమాదిగ, శ్రీనివాస్‌మాదిగ పాల్గొన్నారు.

# ఏదులాపురంలో డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ః** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని, జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్‌నాయక్ ఎంపిడీఓ కుమార్‌కు వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. అలాగే అక్కడి చెరువు సమీపంలోని స్మశానవాటిక వద్ద డంపింగ్ చేస్తుండటంతో నీరు కలుషితం కావడంతో పాటు, దుర్వాసనను వెదజల్లుంతుందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఆ సమస్యను పరిష్కారం చేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరునియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రద్యుమ్న చారి, కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేషిరెడ్డి, కొక్కు రాజు, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి, పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/ మధిర ః** రైతులు పండించిన మిర్చి, పత్తి పంటను ప్రభుత్వం కనీస మద్ధతు ధరలు ప్రకటించి కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మందా సైదులు డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం(ఎఐకెఎస్) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాంబాబుకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకాక రైతులు తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి క్వింటాకు రూ.25వేలు, పత్తి క్వింటాకు రూ.10వేలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని, అలాగే ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ డబ్బులు వెంటనే అకౌంట్లో జమ చేయాలని, రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు శీలం నర్సింహారావు, పడకంటి మురళీ, వడ్రాణపు మధు, వ్య.సం నాయకులు తేలపోలు రాధాకృష్ణ, ఊట్ల శంకర్రావు, మద్దల మహేందర్, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు హనుమాన్ విగ్రహ శంకుస్థాపన ఆహ్వాన పత్రిక అందజేత



**ప్రజాపక్షం/ఖమ్మం:** జూలూరుపాడు మండల పరిధి లోని పాపకొల్లు గ్రామం నందు గల శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఫిబ్రవరి 1వ తారీకున శ్రీ పంచ ముఖ హనుమాన్ 18 అడుగుల విగ్రహ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని కోరుతూ సోమవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ని వైరా క్యాంప్ ఆఫీస్ నందు భక్త బృందం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపకొల్లు గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీనివాస చారి, రొకటి రంగారావు, రాయి బాబు, నవీన్ రాథోడ్, ధర్మరాజుల హరీష్ పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికకై గ్రామసభలు

**ప్రజాపక్షం/ఖమ్మం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికలో భాగంగా ఈ నెల 20, 21, 22, 23 తేదీలలో ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ ఆఫీస్ నందు, ప్రభుత్వ అధికారుల సమక్షంలో గ్రామసభ పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఆర్కే నాయుడు తెలిపారు. కావున గ్రామ ప్రజలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిచ్చెన, మెట్ల సౌకర్యం కల్పించడం అభినందనీయం



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు బండారి గూడెం ప్రధాన రహదారిలో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి దళిత సంఘాల విజ్ఞప్తి మేరకు సింగరేణి మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచంద్ర సానుకూలంగా స్పందిస్తూ అంబేద్కర్ విగ్రహానికి నిచ్చెన, మెట్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేయుటకు ఆదేశాలు జారీ చేయడంతో సింగరేణి ఏరియా వర్క్ షాప్ ఇంజనీరింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఐరన్, నిచ్చెన, మెట్లు, స్టాండ్ తో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ కొత్త విగ్రహం ఏర్పాటు నుండి బాబాసాహెబ్ అంబేద్కర్‌కి జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలలో పూలమాలలు వేయడం మెట్లు లేక అతి కష్టంగా మారింది. మూడు సంవత్సరాల నిరక్షణకు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సానుకూలంగా స్పందిస్తూ నిచ్చెన, మెట్ల సౌకర్యం ఏర్పాటు చేయించడం పట్ల అంబేద్కర్ వాదులు దళిత బహుజన సంఘాల వాళ్ళు స్వాగతిస్తున్నారు.

## చంద్రశేఖర్‌కు ఏఎస్ఐగా పదోన్నతి



**ప్రజాపక్షం/సుజాతనగర్:** సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి చంద్రశేఖర్ ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్, సీఐ రాయల వెంకటేశ్వర్లు, ఎస్ఐ మాలోత్ రమాదేవిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వర్తించి మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని అభినందించారు.

## 24న ఏఐటియూసి ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/మణుగూరు:** కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఏఐటియూసి ఆధ్వర్యంలో 24వ తేది సాయంత్రం 4 గంటలకు మణుగూరు జీఎం కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని, నాగాల పేరిట కాంట్రాక్టు కార్మికుల నుండి ఫైన్ విధానం రద్దు చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మణుగూరు ఏరియా కార్యదర్శి ఆదేర్ల సురేందర్ డిమాండ్ చేశారు. సోమవారం కే సి హెచ్ పీలోసింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల ద్వారా సమావేశం నిర్వహించడం జరిగింది. మణుగూరు ఏరియా ఏఐటీయూసీ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఆదేర్ల సురేందర్ మరియు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచి ఆఫీస్ బెరర్ జి యం కమిటీ సభ్యులు ఆవుల నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఫిట్ జాయింట్ సెక్రటరీ మిట్టపల్లి వెంకటేశ్వరరావు, సివిల్ పిట్ సెక్రటరీ రత్నం, నాయకులు, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీస్ కే.అవినాష్, రాము, అడబాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మా జీవితాల్లో వెలుగులు నింపండి సారూ..!

**-అంగన్‌వాడీ స్కూల్ లేక చిన్నారుల కష్టాలు...**
**-బడికైనా, అంగన్‌వాడీకైనా వెళ్ళాలంటే 1.50 కిలోమీటర్ నడవాల్సిందే..**
**-మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పాయం చొరవ చూపాలని విజ్ఞప్తి**



**ప్రజాపక్షం/కరకగూడెం:** తర తరాలు మారినా దళిత గ్రామాల్లో మార్పు మాత్రం శూన్యంగా మారుతుంది. దశాబ్దాల చరిత్రను చెప్పుకునే రోజుల్లో కనీసం విద్యార్థులు, అంగన్‌వాడీ పిల్లలు స్కూల్కు వెళ్ళటానికి కిలోమీటర్ మేరా నడ వాల్సిన దుస్థితి నేటికీ మారడం లేదు. ఏదో ఒక రోజు తమ జీవితాల్లో మార్పు వస్తుందిలే అని దళిత గ్రామాల ప్రజలు కంటున్న కలలు నేటికీ కలలుగానే మిగిలిపోతున్నాయ్. విద్యార్థులకు ఇబ్బందులకు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. పాఠశాలలకు విద్యార్థులను పంపించాలి అని చెప్పే అధికారులు కనీసం విద్యా ఇబ్బందుల మీద దృష్టి పెట్ట డంలో విఫలం అవుతున్నారు. కరకగూడెం మండలంలో గల తాటిగూడెం గ్రామ పంచాయతీలోని గాంధీ నగర్ గ్రామానికి కనీసం రహదారి మార్గం లేదు. సరేలే రోడ్డు లేకపోతే ఏమిటి కష్టపడి పనిచేసి బ్రతికే మాకు ఏదో రోజు దేవుడు కరుణించి రహదాని ఏర్పాటు చేస్తారు అని ఎన్నో ఆశలతో ఆ గ్రామ ప్రజలు మనుగడ సాగిస్తున్నారు. అయితే ఆ గ్రామ ప్రజలకు పిల్లల చదువుకు మాత్రం పడుతున్న ఇబ్బందిని చూసి మాత్రం ప్రతి రోజు భయంతో గడు పుతున్నారు. ఆ ఊరిలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటుకు నిధులు గతంలో మంజూరైంది. అయితే సదరు కాంట్రాక్టర్ పనులను ప్రారంభించి మధ్య లోనే పనులను నిలిపి వేసి సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. విద్యార్థులు, అంగన్‌వాడి పిల్లలు స్కూల్‌కు వెళ్ళాలంటే సుమారు ఒకటిన్నర కిలోమీటర్ నడకమార్గంగా వెళ్ళాలి. ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఇక్కడ విద్యార్థులు, పిల్లల తల్లితండ్రులు రోజు కూలి పనులు చేసు కుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే వారు కూలీ పనులకు వెళ్ళినా కూడా తమ పిల్లలు ఏలా ఉన్నారో నడక మార్గంగా ఒకటిన్నర కిలోమీటర్లు నడిచి వెళ్ళాలని, దిన దినం భయంతో కాలం వెళ్ళదీస్తున్నారు. తమలా తమ పిల్లలు ఉండకూడదని, రెక్కాడితే గానిడొక్కాడని తల్లితండ్రులు వారికి వచ్చిన సంపాదనతో పిల్లల చదువు కోసం ఖర్చు చేస్తున్నారు. అయతే కనీసం విద్యార్థుల అవస్థలపై రహదారి మార్గం, అంగన్‌వాడీ కేంద్రం పనులు తిరిగి ప్రారంభించాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరినప్పటికీ, రోడ్లపై ఏమన్నా అవుతుందనే భయంతో తల్లిదం డ్రులు కొంత మంది పిల్లల్ని స్కూళ్ళకు కూడా పంపించడం లేదు. పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓట్ల కోసం వచ్చి మాట్లాడే నాయకులు తమ జీవితాలను బాగుచేస్తారు... అనుకుంటే తమ సమస్యలు చెప్పటానికి వెళ్ళినా సరే పట్టించుకోవడం లేదని బాధపడుతున్నారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క, పిన పాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవ చూపాలని కోరుతున్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం చేయాలి




**ప్రజాపక్షం/దమ్ముపేట:** మండల కేంద్రమైన దమ్ముపేట గ్రామంలో శివారులో గల, మల్లారంలో నిలిపివేసిన డబల్ బెడ్ రూంలలో నిరుపేద కుటుంబాలు దేరాలు వేసుకుని గత 15 రోజులుగా నివాసం ఉంటున్నారు. వాటి మీద రెవెన్యూ వారు ఖాళీ చేయించాలని పోలీసు వారి సహకారంతో ఖాళీ చేయించారు. అదే విషయాన్ని తెలియజేస్తూ యంత్రాంగం రాజకీయ ప్రలోభాలకు లొంగిపోకుండా ఇల్లు లేని నీరుపేదలకు ఇవ్వాలని సోమవారం ప్రధాన డిమాండ్ తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వివిధ రాజకీయ పార్టీలు అధికార పార్టీలు ఉన్నటువంటి వారు వాళ్ల అండదండలతో మాకు మంత్రి అండ ఉన్నది, ఎమ్మెల్యే అండ ఉన్నది అని చెప్పి వాళ్ళ పేర్లు చెప్పుకుంటూ, భూములను కబ్జా చేస్తున్నారన్నారు. అలాంటి భూములను వెలికి తీసి ప్రధానంగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుపేదలు ఎవరైతే ఉన్నారో పార్టీలకు అతీతంగా ఆ స్థలాలు పంచాలని డిమాండ్ చేశారు. అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే చెబుతుందో ఈ నెల 20వ తారీకు నుంచి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెబుతుంది ఆ 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమర్లపూడి రాము, ప్రభాకర్ కొండూరు వీరబాబు, రక్కాల అనిల్ కుమార్, జున్నురి నాగరాజు, దుర్గ అక్క, జుంజునురి ముక్తేశ్వరి, గంగాధర నాగమణి, జగదీష్, సుజాత, ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు భారంగా మారిన కోడిగుడ్డు




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మండల విద్యాశాఖ కార్యాలయం ముందు సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించి మండల విద్యాశాఖ ప్రధాన అధికారి నక్క రాజేశ్వరరావుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని లేని యెడల బహిరంగ మార్కెట్లో ఉన్నటువంటి రేట్లు కార్మికులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్తుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు తెల్లగారపు రామారావు, కర్నాటి బసవయ్య, మధ్యాహ్నం వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు, కుంట వెంకమ్మ, పొదిలి సావిత్రి, పూచి సీత, సక్కుబాయి, అనసూర్య, భారతి, కృష్ణ తులసి, రత్నకుమారి, సత్యవతి, కృష్ణవేణి, కనకదుర్గ, రాజ్యల, సుశీల, విజయలక్ష్మి, శివకుమారి, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మంగపతి, రెడ్డి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండల కేంద్రంలో ఎంఎల్ఏ జారే ఆది నారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి నివాసంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపి అధ్యక్షతన ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ములకలపల్లి గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పువ్వాల మంగపతి, ప్రధాన కార్యదర్శిగా తిరుపతిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కరుటూరి కృష్ణ, షేక్ ఖాదర్ బాబా, మేకల పెద్ద వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ శనగపాటి అంజి, దుగ్గి సంపత్‌కుమార్, ఎండి జహీర్, శ్రీరాముల నాగేశ్వరరావు, వల్లపు మహేష్, ఈర్ల మహేశ్వరావు, ముదిగొండ శ్రీను, మేకల రాజేష్, మిర్యాల అవినాష్, పసుపులేటి గణపతి, పాలకుర్తి దివాకర్, పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు

**-ఖమ్మం నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** డివిజన్లలో పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. సోమవారం కమిషనర్ అభిషేక్ అగస్త్య 21, 37 డివిజన్లలో పర్యటించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఆయా డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీలు శుభ్రంగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోమారు ఇలా కనపడితే జవాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. 21వ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు శుభ్రంగా లేకపోవడంతో పాటు రోడ్డుపైన చెత్తకుప్పలు ఉండడంతో స్థానిక జవాన్ బి. శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలని అసిస్టెంట్ కమిషనర్, శానిటరీ సూపర్‌వైజర్‌ను కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. జవాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు తమ డివిజన్ పరిధిలో పారిశుధ్యానికి సంబంధించి ఎటువంటి లోపాలు తలెత్తవద్దని డ్రైనేజీలు, రోడ్లు శుభ్రంగా ఉండాలని, చెత్త సేకరణ చేయకపోయినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పారిశుధ్య నిర్వహణపై సమీక్ష...**

నగర పాలక సంస్థ కార్యాలయంలో శానిటరి సూపర్‌వైజర్, శానిటరి ఇన్‌స్పెక్టర్లతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ప్రతి రోజు వారి వారి డివిజన్లలో ఉదయం 5.30 గంటల నుంచి 11 గంటల లోపు పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. డివిజన్‌లో చెత్త చెదారం లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు. ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్లలో ఓపెన్ ప్లాట్స్‌ను శుభ్రం చేసేందుకు ఇద్దరు వర్కర్లను మధ్యాహ్న సమయంలో నియమించుకుని శుభ్రపరిచే కార్యాచరణ చేపట్టాలన్నారు. డివిజన్లలో ట్రాక్టర్ డ్రైవర్, ఆటో డ్రైవర్ రాని యెడల శానిటరి సూపర్ వైజర్‌కు ముందుగా తెలియజేయాలన్నారు. ప్రతి రోజు డివిజన్‌లో ఎంత మంది వర్కర్లు వచ్చారు, ఎంత మంది గైర్హాజరు అయ్యారో ప్రతి రోజు అటెండెన్స్ వివరాలు పంపాలన్నారు.

## నాలుగు పథకాలు అమలుపై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశం సోమవారం మండల ప్రత్యేక అధికారి డి. శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ఆర్డిఓ కల్లూరు రాజేంద్రర్ హాజరయ్యారు. పెనుబల్లి మండలంలో 33 గ్రామ పంచాయతీలలో 21, 22, 23 తేదీలలో గ్రామ సభలను నిర్వహించి రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు నాలుగు పథకాలు అమలుకై 21, 22, 23, తేదీలలో గ్రామసభలు మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ, కోఆర్డినేషన్ డిపార్ట్మెంట్ సమక్షంలో గ్రామసభలను పూర్తి చేసి నివేదికలను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు ఆదేశించారు. మండల స్థాయి అధికారులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, అంగన్వాడి, ఐకెపి, ఈజీఎస్ సిబ్బందులకు గ్రామసభల నిర్వహణ కార్యచరణ పై అవగాహన కల్పించారు. నాలుగు పథకాలు అమలుకై అర్హులైన ప్రతి ఒక్కరి పేరును నమోదు నమోదు చేయాలని ఆర్డీవో రాజేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో అన్నపూర్ణ, ఏవో ప్రసాద్ రాజు, ఏపీవో ప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం మానుకోండి

**పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ**



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎంతో దృఢ సంకల్పంతో ఉన్నారని అనర్హులకు కాకుండా ప్రతి ఒక్క అర్హుడికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించేందుకు అధికారులను గ్రామాలలో గ్రామ సభలు పెట్టి గ్రామస్తుల అందరి ముందు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ఇందిరామరాజ్యం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తుందని జనవరి 26న రైతు భరోసా ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పథకాల అమలకు శ్రీకరం చుట్టిందని ఆయన అన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరికి సందేహాలున్న ఉన్న తాహసిల్దార్ కార్యాలయంలో తమ సందేహాలను విన్నవిస్తే వారు పరిష్కరిస్తారని సూచించారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని నిరంతరం రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తుందని తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రేగా



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలో పలు కుటుంబాలను మాజీ రాష్ట్ర ప్రభుత్వ విప్, మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కంఆతారావు పరామర్శించారు. సోమవారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ముందుగా మండల బిఆర్ఎస్ నాయకులు మొగిళ్ల వీరారెడ్డి ఏర్పాటు చేసిన తేనేటి విందుకు హాజరయ్యారు. అనంతరం రామచంద్రపురం గ్రామంలో మద్ది బక్కారెడ్డి తండ్రి మద్ది శంకరయ్య దశ దిన కర్మకు హాజరై, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన వ్యక్తి గత కొద్ది రోజుల క్రితం తాటి చెట్టుపై నుండి కిందపడి రెండు కాళ్లు విరిగిన కొండా వీరయ్యని పరామర్శించారు. అనంతరం మల్లెలమడుగు గ్రామ పంచాయితీ ఎస్టీ కాలనీలో కుంజా శ్రీను హార్ట్ స్ట్రోక్‌తో మరణించారని విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎస్సీ కాలనీకి చెందిన జినక ప్రభాకర్ అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహమునకు వెళ్లి పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, కందుల కృష్ణార్జున రావు, మొగిళ్ల వీరారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంపేనా శ్రీను, మేడవరపు సుధీర్, నక్కల బోయిన పాపారావు, మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, సురేష్‌రెడ్డి, కృష్ణ, శ్రీను, శేఖర్, డాక్టర్ బాబు, హుస్సేన్, పున్నారావు, నరేష్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంపై దాడి చేసిన వారిని శిక్షించాలి




**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములుపై డిసెంబర్ 23న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారు. ఈ సంఘటపై జనవరి 12న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన రౌండ్ టేండ్ సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని దాడులకు పాల్పడ్డ వారిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనగా జనవరి 20న నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆళ్లపల్లి మండల టీచర్‌లు హాజరైనారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కొమరం శాంతారావు, ఏటిఏ రాష్ట్ర నాయకులు ముడిగ సమయ్య, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, యుటిఎఫ్ మండల నాయకులు, పిఆర్‌టియు మండల నాయకులు, ఉపాధ్యాయులు వీరన్న, బాలాజీ, వెంకటేశ్వర్లు, వీరన్న, కోటేశ్వరి, మండల విద్యా వనరుల సిబ్బంది సర్వేష్, గొగ్గల రామయ్య, చైతన్య, పుట్ట వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఐఎన్‌టియూసి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఈనెల 31న జరగనున్న ఐటిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో భాగంగా ఐఎన్‌యుసి మిత్రపక్షాలు శుక్రవారం నుండి ఇంటింటికి ఐఎన్‌టియూసి అనే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా తాళ్ళగొమ్మూరు, కోయగూడెం, ముత్యాలమ్మ పేట, సారపాక, రెడ్డిపాలెం పంచాయితీలలో ఉన్నటువంటి కార్మిక సోదరులందరికీ 13వ వేతన ఒప్పందంలో జరిగిన నష్టాలు వివరిస్తూ ఐఎన్‌టియూసి మిత్రపక్షాలు గెలిస్తే చేసేటటువంటి ముఖ్యమైన ఆరు గ్యారెంటీలను కార్మికులకు వివరిస్తూ ముందుకు సాగుతుందని ఐఎన్‌టియూసి మిత్రపక్షాల అధ్యక్ష, కార్యదర్శులు గొనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి ఐఎన్‌టియూసి కార్యక్రమం ఎంతో విజయవంతంగా ముందుకు సాగుతుందని కార్మికులు నుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఈనెల 31న జరగబోయే ఎన్నికల్లో ఐఎన్‌టియూసి మిత్రపక్షాలు భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టియూసి మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కందకం తవ్వకాన్ని అడ్డుకున్న పోడుదారులు



**ప్రజాపక్షం/ఖమ్మం :** చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామ శివారులోని అటవీ భూముల్లో సోమవారం ఫారెస్టు అధికారులు కందకం తవ్వకం పనులను పోడుదారులు అడ్డుకున్నారు. పోడుదారులకు, అటవీ శాఖ అధికారులకు వాగ్వివాదం చోటు చేసుకుంది. తమ పోడుభూముల్లోంచి మధ్యలో కందకం తవ్వకం పనులు చేపట్టవద్దని పోడుదారులు వాదిస్తుండగా, పోడు పట్టాలు ఉన్న భూముల జోలికి మేం రావడం లేదని, పట్టాలు లేని అటవీభూములకు రక్షణగా కందకం తవ్వుతున్నామని అటవీ శాఖ కొత్తగూడెం డివిజనల్ అధికారి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. పోడుదారులు తమ సాగులో ఉన్న భూములను కాపాడుకోవాలని, అనవసరంగా కొత్తగా పోడు కొట్టడం, అడవుల్ని ధ్వంసం చేయటం సరికాదన్నారు. అడవుల సంరక్షణ అందరి బాధ్యతని, అడవుల పెంపకం భావితరాలకు అవసరమన్నారు. వివాదం వద్దకు ఎస్ఐ శివరామక్రిష్ణ తన సిబ్బందితో వచ్చి పోడుదారులను సముదాయించారు. చంద్రుగొండ రేంజర్ శ్రీనివాసరావు, జూలూరుపాడు రేంజర్ ప్రసాదరావు, కొత్తగూడెం రేంజర్ శ్రీనివాసరావులు అక్కడ సిబ్బందితో కందకం పనులు పర్యవేక్షించారు.

## నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన




**ప్రజాపక్షం/ఖమ్మం :** తుక్కుగూడ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరాములుపై జరిగిన దాడికి నిరసనగా ఉపాధ్యాయ సంఘం పిఆర్‌టియు పిలుపు మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో సోమవారం విధులకు హాజరై, తమ నిరసనను తెలియజేశారు. ఈసందర్భంగా పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి డి వాజిద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు భద్రత లేకపోవడం శోచనీయమన్నారు. దాడులు పునఃరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షురాలు బేబిరాణి, మహిళ ఉపాధ్యక్షురాలు విజయకుమారి, మండల కార్యదర్శి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన హన్మంతరావు



**-కొలువుదీరిన నూతన పాలక వర్గం**
**-పలువురి అభినందనలు**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్‌గా యరగర్ల హన్మంతరావు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఛైర్మన్‌గా యర్లగర్ల హన్మంతరావు, వైస్ ఛైర్మన్‌గా తల్లాడ రమేష్, డైరెక్టర్లుగా బానోత్ రమేష్, రెంటాల ప్రసాద్, వడ్లమూడి శైలజ, ముర్రిమేకల నాగేశ్వరరావు, షేక్ లతీఫ్, తమ్మిని నాగేశ్వరరావు, అంగడాల నర్సింహారావు, చెరుకూరి సీతారాములు, అంగోత్ చిట్టిబాబు, బానోత్ బీమానాయక్, వెనిగళ్ల బాబూరావు, బోజడ్ల సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నూతన పాలక వర్గం ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలిపారు. రైతులతో పాటు వ్యాపారులు, కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారుల సహకారంతో పనిచేస్తామని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను రాష్ట్రం లోనే మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు.

**పలువురి అభినందనలు...**

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన యరగర్ల హన్మంతరావు తో పాటు వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్ డైరెక్టర్లకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ, నగర కార్యదర్శి మహ్మద్ జావిద్, ఆత్మ ఛైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, కార్పొరేటర్ కమర్తపు మురళి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం తో పాటు అధికారులు, వ్యాపారులు, నాయకులు, కార్మికులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

# పాదయాత్రకు అనుమతి ఇవ్వాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** జిల్లాలో జరిగే 10 కిలోమీటర్ల పాదయాత్రలో పాల్గొనేందుకు అనుమతి కోరుతూ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారి భూక్యా సురేష్‌కు వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగే పాదయాత్రలో పాల్గొంటున్నామని, అందుకు వైద్యాధికారిని అనుమతి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ వై రాధ, సిహెచ్ పుష్పలత, ఏ దేవకరుణ, ఎం కుమారి, జె కళ్యాణి పాల్గొన్నారు.

# భూమి లేదు.. ఉపాధి హామీ పనికి పోలే.. ఆత్మీయ భరోసా వచ్చేనా..

**ప్రజాపక్షం/పెనుబల్లి:** సెంటు భూమి లేదు సారు.. ఉపాధి హామీ పనికి వెళ్ళలేదు సారు.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వచ్చేనా సారు.. అంటూ భూమి లేని నిరు పేదలు ఆవేదన చెందుతున్నారు. ఉపాధి హామీ పనికి పోతే చాలీ చాలని కూలి వస్తది దాంతో పెళ్ళాం బిడ్డలని పెంచలేము ఆలా అని వ్యవసాయం చేద్దాం అంటే భూమి లేదు. కుటుంబం బతకాలి అందుకే ఇతర పనులు, ముఠా పని, ధాన్యం లోడింగ్, తాపి పనిలో కూలీకి నాభర్య తో కలసి ఇద్దరం పోతే కుటుంబం అనే బండి బతుకు సాగుతుంది. అందులోనే పిల్లల చదువు, ఇంటి ఖర్చులు, ఆరోగ్యం కొరకు ఇలా అన్ని భరించాలి అంటే ఇతర పనులకు మాత్రమే వెళ్ళాలి సార్లు, పాలకులు ఆలోచించాలి. సెంటు భూమి లేని నిరు పేదలకు ఆత్మీయ భరోసా మంజూరు చేయాలని కోరుతున్నారు. ఉపాది హామీ పనికి 20 రోజులు వెళితేనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటే కొద్ది మందికి మాత్రమే అర్హత వుంటుందని నిజంగా సెంటు భూమి లేని వారిని గుర్తించి ఈ పథకాన్ని మంజూరు చేయాలని నిరుపేదలు కోరుతున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/మణుగూరు:** పినపాక నియోజకవర్గం పరిధిలోని భూర్గంపాడు, పినపాక మండలాలకు చెందిన లబ్ధిదారులకు సిఎం అర్ఎఫ్ చెక్కులను సోమవారం స్థానిక క్యాంప్ కార్యలయంలోశాసన సభ్యులు పాయం వెంకటేవ్వర్లు పంపిణీ చేశారు. రెండు మండలాలకు చెందిన లబ్ధిదారుకు1,25,000 రూపాయల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని, ఆర్థికంగా ఇబ్బంది పడుతన్న కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. నియోజక వర్గంలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని, పేదల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగేరు, భూర్గంపాడు,పినపాక మండలాల కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించండి



**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం వేంసూరు మండల ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ బిల్లులు జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, నిత్యవసర సరుకులు ధరలు పెరిగి కొనలేని పరిస్థితి ఏర్పడిందని, కోడి గుడ్డు ధర మార్కెట్ రేటు కంటే మూడు రూపాయలు అదనంగా ఉందని, అరకొర వేతనాలతో అవి కూడా సకాలంలో అందక బిల్లులు సకాలంలో అందక అనేక రకాల ఇబ్బందులు పడి వంట చేస్తున్న కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన ప్రకారం 10000 జీతం పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్లు, సరుకులు, బియ్యంతో పాటు గ్యాస్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జావా కాశి పోస్తున్న వాటికి ఎలాంటి బిల్లు రావట్లేదని ప్రత్యేక బిల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, ఎస్సీ, ఎస్టీ బీసీ పేరుతో బిల్లులు చెల్లించడం వల్ల వారి పరిస్థితి రంగా మారిందని బిల్లులో సమగ్రమైన సమాచారం లేకుండా అరాకొరగా ఏసి చేతులు తెలుపుకుంటున్నారని దీనిపై సమగ్ర లెక్కలు చూపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోరుతూ పెద్ద ఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ ఎస్.కె రంజాన్ బి, కర్రీ రాజమ్మ, పిల్లి బుచ్చాలు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి లోక వెంకటేశ్వరరావు, బింగి వెంకటేశ్వరరావు, సామ్రాజ్యం, లాల్ మహమ్మద్, సీతా మహాలక్ష్మి, రాధమ్మ, సూరమ్మ, నాగమణి, కనకమ్మ, మల్లమ్మ, పుల్లమ్మ, కోటయ్య, ఇందిరా, వరలక్ష్మి, మంగ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై గ్రామసభలు

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రభుత్వ పథకాలపై మంగళ, బుధవారాల్లో మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ మన్నె ఉషాశారద తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలపై గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు అందరూ గ్రామసభలకు హాజరై పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మూల్పూరి శ్రీనివాసరావు దంపతులు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం సహకార సంఘం అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ స్వప్న దంపతులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా భట్టి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బలమైన క్యాడర్ కలిగిన నాయకులు మూల్పూరి శ్రీనివాసరావు తనదైన శైలిలో రాజకీయాల్లో రాణిస్తున్నాడు. గడిచిన ఐదేళ్లకాలంలో ఆయన కుటుంటం నుండి తన సతీమణి జమలాపురం గ్రామసర్పంచ్‌గా అలాగే వారి సోదరుడి సతీమణి గ్రామ ఎంపటిసిగా ఎన్నికయ్యారు. అలాగే మూల్పూరి శ్రీనివాసరావు ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆయన వెంట పెద్ద ఎత్తున అనుచరగణం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# తెలంగాణలో విద్యుత్‌ను స్తంభింపజేస్తాం






**- విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**
**- ఆర్టిజన్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం**

**ప్రజాపక్షం / పాల్వంచ :** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగంలో జెన్కో, ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని కోరుతూ రాష్ట్రంలో జనవరి 20 నుండి 25వ తేదీ వరకు రిలే నిరహార దీక్షలు చేపట్టారు. అందులో భాగంగా పాల్వంచలోని కేటీపీఎస్ గేట్ ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన రిలే నిరాహార దీక్షలను సోమవారం విద్యుత్ ఆర్టిజన్ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు నరాటి ప్రసాద్, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎండీ వజీర్ కార్మికులకు పూల దండలు వేసి దిక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న 20వేల మందొ కార్మికులను కనవర్షన్ చేయకుండా ఆర్టిజన్ అని పేరు పెట్టి అన్యాయం చేశారన్నారు. ఆర్టిజన్ అని జీఓ వలన కార్మికుల ఉనికి ప్రశ్నర్థకంలో ఉన్నదని, జీవితం మొత్తం రెగ్యులర్ కాకుండా వెట్టి చాకిరి చేస్తూ సమిధులు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం 5ఏళ్లు పూర్తి సర్వీస్ చేసిన కార్మికులను ఇంక్రిమెంట్, గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలని కానీ 10ఏళ్ళు దాటినా పదోన్నతి లేదని, కార్మికులచే వెట్టి చాకరి, శ్రమ దోపిడిని ప్రభుత్వం చట్టబద్ధం చేశారని అన్నారు. తక్షణం అందరికి కనవర్షన్ చేయాలని, కేసీఆర్ చేసిన మోసం నుండి కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి కనవర్షన్ చేయాలని కోరారు. లేని యెడల తెలంగాణ మొత్తం విద్యుత్ సరఫరా స్తంభింప చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గుంత వద్ద రక్షణ సూచికలు ఏర్పాటు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో పాత కూరగాయల మార్కెట్ వద్ద అమృత పథకం క్రింద వాటర్ ట్యాయంక్ నిర్మించేందుకు గుంటను తవ్వారు. ఆ గుంట వద్ద ఎలాంటి రక్షణ సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజాపక్షం దినపత్రికలో గుంట తవ్వి వదిలేశారు అనే శీర్షికను ప్రచురించడం జరిగింది. ఈ శీర్షికకు స్పందించిన అధికారులు అసంపూర్తిగా ఆగిపోయిన ట్యాంక్ నిర్మాణం కోసం తీసిన గుంట వద్ద సూచికలతో పాటు రక్షణగా తాడు ఏర్పాటు చేశారు.

ప్రజాపక్షం ఎఫెక్ట్

# వంద కోట్లతో వైరా మున్సిపాలిటీ అభివృద్ధి



**-రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు**
**-పాలకవర్గ ప్రజాప్రతినిధులకు అభినందనలు**
**-ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ సాధారణ సమావేశం, మున్సిపాల్ పాలకవర్గ చివరి సమావేశం సోమవారం వైరా మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ జైపాల్, మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.100కోట్లు రానున్నాయని, దానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు పంపించడంతో పాటు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కని మంత్రులను కలిసి వివరించడం జరిగిందని, త్వరలోనే రూ.100కోట్లు వైరా మున్సిపాలిటీకి రానున్నాయని అన్నారు.ఆ నిధులతో ప్రతి వార్డు అన్ని సౌకర్యాలతో డ్రైనేజీలు, రోడ్లతో పాటు సుందరీకరణంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. వైరా మున్సిపాలిటీ పాలకవర్గం ఈ నెల26తో పూర్తవుతున్న నేపద్యంలో కౌన్సిలర్లు అందరరూ ఈ ఐదు సంవత్సరాలు ఒకరికి ఒకరు సహాయంగా ఉంటూ రాజకీయాలకు అతీతంగా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేశారని, కౌన్సిలర్ పదవీకాలం అయిపోయిన తర్వాత కూడా ప్రతి వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, ఈ సందర్భంగా మీకు అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్‌చైర్మన ముళ్ళపాటి సీతారాములు, తెలంగాణ రాష్ట్ర మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, పొదిల హరినాధ్, పమ్మి అశోక్, కమీషనర్ చింతా వేణు, కౌన్సిలర్లు దేడికుమారి, బత్తుల గీత, మాదినేని సునీత, లగడపాటి లక్ష్మీ రాజ్యం, కన్నెగంటి సునీత, కర్నాటి నందిని, దారెల్లి పవిత్రకుమారి, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, గుడిపూడి సురేష్, చల్లగుండ్ల నాగేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, గుగులోతు లక్ష్మీ బాయి, ఇమ్మడి రామారావు, అప్పం సురేష్, బీబా, మున్సిపాల్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారి భాస్కర్, ఏఈవో శ్రీమన్య, ఆర్ఐ ప్రదీప్, పలువురు వార్డు అధికారులు, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో లొల్లి...!



ప్రజాపక్షం/నేలకొండపల్లి : మండలంలోని ఆచార్లగూడెం లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను లబ్ధిదారులకు కేటాయించేందుకు సోమవారం ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్.రమేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ ను నిర్వహించారు. గ్రామంలో నిర్మించిన 18 ఇళ్ల కు లబ్ధిదారుల ను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. అధికారులు సిద్ధం చేసిన అర్హుల జాబితా ను ప్రకటించారు. వీటి పై అభ్యంతరాలను స్థానికులు వ్యక్తం చేశారు. ఇంకా గ్రామంలో అర్హత ఉన్న వారు చాలా మంది ఉన్నారని వారికి కూడ ఇవ్వాలని కోరారు. ఈ నేపధ్యంలో అధికారులతో వాగ్వివాదంకు దిగారు. కాగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చొరవ తీసుకుని వారితో ప్రత్యేకంగా చర్చించారు. వారి వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. వీరికి మిగిలిన స్థలాలను కేటాయించాలని సంబందితఅధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.మానిక్రావ్, మండల పంచాయతీ అధికారి శివ, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బీ.రవి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఇందిరమ్మ కమిటి సభ్యులు, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూస సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని ఆచార్లగూడెం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కు సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..తెలంగాణ లో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. బోనస్ తో రైతుల కు ఎంతో ప్రయోజనం జరిగిందని అన్నారు. నాలుగు పథకాలతో అన్ని వర్గాల వారిని అదుకునేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని. యం. వెంకన్న, బచ్చలకూరి పెద్ద మైసయ్య, కొత్తపలి సుబ్బారావు, వెంకట్రామయ్య, రామయ్య చంద్రశేఖర్, భూ చక్రవర్తి, సైదా, సాయి నవీన్, లాల్ పాషా, నజీర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడిపై దాడి సిగ్గుచేటు



**ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు**

ప్రజాపక్షం/నేలకొండపల్లి : తుక్యగూడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పై దాడి చేయటం సిగ్గుచేటు అని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధి యూటీఎఫ్ మండల కార్యదర్శి తొర్తి గురవయ్య పేర్కొన్నారు. మండలం లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా, తుక్కుగూడ పాఠశాల లో అయ్యప్ప మాలధారణ విద్యార్థికి మోకాలు తగిలిందని హెచ్ఐయం రాములు పై దాడి చేశారని అన్నారు. అసభ్య పదజాలంతో దూషించి, విచక్షణ రహితంగా దాడి చేయటం సరికాదని అన్నారు. అదే విధంగా పర్నిచర్ ను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇంత జరిగినా పోలీసులు కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. వెంటనే అరెస్ చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్జిల్లా కొటగిరి లో ఉపాధ్యాయుడు పై దాడి చేశారని అన్నారు. ఉపాధ్యాయులు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని, వారికి రక్షణ కల్పించాలని కోరారు. ఉపాధ్యాయుల పై అరాచక శక్తుల దాడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మండడపు శ్రీనివాసరావు, రామారావు, గోవిందరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం జిల్లా కార్యదర్శిగా సత్యనారాయణ



ప్రజాపక్షం/నేలకొండపల్లి : తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శి గా నేలకొండపల్లి కి చెందిన జెర్రిపోతుల సత్యనారాయణ ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ సోమవారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. గౌడ సంఘం అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. తన పై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలం లోని పలువురు సత్యనారాయణ నియామకం పట్ల హర్షం ప్రకటించారు. ఘనంగా సన్మానించారు.

# మధ్యాహ్న భోజన వర్కర్స్‌ను ఆదుకోవాలి




ప్రజాపక్షం/సుజాతనగర్: తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన వర్కర్స్ ను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఎంఈఓకి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏఐటియుసి సుజాతనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంట కార్మికులపై అన్యాయాలు, అక్రమాలు అడ్డుకోవడం కోసం ఎంఈఓ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. కోడిగుడ్డుకు ఐదు రూపాయలు అందించడంతో ఎనిమిది రూపాయలు ఖర్చు రావడంతో ఇబ్బందులు గురికావాల్సి వస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 3000 రూపాయలు ఇచ్చే వేతనం కూడా సరైన సమయంలో అందించడంలో విఫలం అయ్యారు అన్నారు. మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దసురు, కుమారి హనుమంతరావు, బొడ్డు కేశవరావు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# సుధాదేవి పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో భారీ శాఖాహార ర్యాలీ



ప్రజాపక్షం/పాల్వంచ : సుధాదేవి పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ పాల్వంచ వారి 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పాల్వంచలో 24గంటల మహాధ్యానంతో పాటు భారీ శాఖాహార ర్యాలీ నిర్వహించారు. సుధాదేవి పిరమిడ్ హనుమంతరావు, సరస్వతిల సారధ్యంలో 150మంది ధ్యాన యోగులతో బొల్లెరిగూడెం నుండి హైస్కూల్ రోడ్, నటరాజ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, బస్టాండ్ సెంటర్, కూరగాయల మార్కెట్, శాస్త్రిబొమ్మ మీదుగా భారీ శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం సుధాదేవి పిరమిడ్ బొల్లెరిగూడెం ధ్యాన గురువు సురంపల్లి హనుమంతరావు, సరస్వతి ల అధ్యక్షతన జరిగింది.

# పరివర్తన యశోద ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**- ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు**



ప్రజాపక్షం/భద్రాచలం : పరివర్తన యశోద ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ఫౌండేషన్ తొలి వార్షికోత్సవం సందర్భంగా సోమవారం వికలాంగులు, వృద్ధులు, పేదలకు బియ్యం పంపిణీ చేయడంతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా విచ్చేసిన ఎంఎల్ఏ మాట్లాడుతూ సమాజంలో అభాగ్యులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సేవలు వెలవడం అభినందనీయం, వారి నిస్వార్థ సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకం అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరికొందరు సేవ చేసేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా సమావేశ ప్రాంగణంలో ఎంఎల్ఏ సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమాకాంత్, వెంకటరెడ్డి, చాట్ల రవికుమార్, కొప్పుల తిరుపతి, జిందా, రాజీవ్, అలవాల రాజా, వాల్మీకి, మేకల లత, నాగమణి, చిట్టిబాబు, ఈశ్వర్ రెడ్డి, జాన్‌కుమార్, ప్రభాకర్, రమాదేవి, రాణి, అప్పారావు, లక్ష్మణ్, గిరి, నిహాల్ పాల్గొన్నారు.

# గ్రామసభలపై విస్తృత ప్రచారం చేయాలి



ప్రజాపక్షం/చింతకాని : నేటి నుంచి నిర్వహించనున్న గ్రామసభలపై గ్రామల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని చింతకాని మండల ప్రత్యేకాధికారి డిఎస్‌వో చందన్‌కుమార్ తెలిపారు. సోమవారం చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామసభల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఒక రోజు ముందు టాంటాం ద్వారా ప్రజలకు తెలియపర్చాలన్నారు. గ్రామసభలో ప్రతి ఫిర్యాదును స్వీకరించాలన్నారు. అనంతరం చింతకాని లో రేషన్‌కార్డుల సర్వే తీరును పరిశీలించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కూరపాటి అనంతరాజు, ఎంపీడీవో రామయ్య, ఏవో మానస, డీటీ వీరభద్రునాయక్, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 26న మోటార్ సైకిల్ ర్యాలీ

**-ఎంపిల ద్వారా కేంద్రానికి రైతాంగ సమస్యలు**
**-సంయుక్త కిసాన్ మోర్చా**






**ప్రజాపక్షం/ఖమ్మం :** పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్, మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా నేతలు తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం సోమవారం సిపిఎం కార్యాలయంలో జరిగింది. మోటార్ సైకిల్ ర్యాలీని విజయవంతం చేసేందుకు విస్తృత ప్రచారం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. పార్లమెంటు సభ్యుల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించే విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు లేఖలు అందజేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ద్వారా లేఖను కేంద్ర ప్రభుత్వానికి పంపేందుకు ఎంపి క్యాంపు కార్యాలయ బాధ్యులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, ఎస్‌కెఎం నేతలు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, మురళి పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ఇండ్లను పేదలకు కేటాయించండి

**-సిపిఐ డిమాండ్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాజీవ్ స్వగృహ ఇండ్లను అర్హులైన పేదలకు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేసింది. సోమవారం సిపిఐ నేతలు రాజీవ్ స్వగృహ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం మాట్లాడుతూ పాలకులు రాజీవ్ స్వగృహ ఇండ్ల పట్ల నిర్లక్ష్యం వహించారని దీనితో కోట్లాది రూపాయల ప్రజా ధనం వృధా అయిందని తెలిపారు. దశాబ్ద కాలంగా రాజీవ్ స్వగృహ ఇండ్ల గురించి పట్టించుకున్న నాధుడే లేడన్నారు. ఇండ్లకు మరమ్మతులు నిర్వహించి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి అందజేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం నిర్మించిన ఈ ఇండ్లను ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రస్తుత పాలకులు పంపిణీ చేయాలని సలాం సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, జ్వాలా నర్సింహారావు, ఎండి రెహ్మాన్, శేఖర్ నాయక్, చానా, రఫీ, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి

**- ప్రజాభిప్రాయం మేరకు, ప్రజల సమ్మతితో జరగాలి**
**- అర్హుల జాబితా ప్రదర్శించాలి**
**- దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయండి**
**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**ప్రజాపక్షం/భద్రాచలం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయతలపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డుల జారీ సంక్షేమ పథకాల అమలులో భాగంగా నేడి నుండి నిర్వహించనున్న గ్రామసభలు పూర్తి ప్రజా సమ్మతితో జరగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి ఆర్‌డిఓలు, తహాశిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు,ఎంపిఓలు, పంచాయితీ కార్యదర్శులతో పాటు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభల సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామసభ నిర్వహించే ప్రణాళికలు రూపొందించాలని, సభ జరిగే ప్రదేశంలో టెంట్లు, మైక్ సెట్లు, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభల్లో ప్రజలు లేవనెత్తే సందేహాలను అధికారులు నివృత్తి చేయాలని, ప్రజలు పెద్దెత్తున పాల్గొనేలా చూడాలని, ఇందులో భాగంగా ఫెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల జాబితాను గ్రామసభల్లో ప్రదర్శించాలన్నారు. జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తులు అందించేందుకు ప్రత్యేక కౌంటర్లు సిద్ధం చేయాలన్నారు. ఈ విసి లో జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, హౌసింగ్ పిడి శంకర్, జిల్లా వ్యవసాయాధికారి బాబూరావు, జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి, ఏఓ రమాదేవి, వ్యవసాయశాఖ ఏడిలు, ఇదర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాలి : ఐటిడిఎ పిఓ



**ప్రజాపక్షం/భద్రాచలం :** సంక్రాంతి సెలవులు ముగించుకుని ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు వచ్చిన విద్యార్థుల ఆరోగ్యాల పట్ల సంబంధిత హెచ్ఎంలు, వార్డెన్‌లు జాగ్రత్తలు తీసుకోవాలని ఐటిడిఏ పిఓ బి రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బారుకు హాజరైన ఆయన పలు ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, సెలవులు అనంతరం ఇళ్ల నుండి విద్యార్థులు చేరుకుంటారని, వారికి ఇంటిపై బెంగ ఉంటుందని, మరో ప్రక్క తడి వాతావరణం ఉన్నందున జలుబు, దగ్గు వంటివి సంభవించే అవకాశం ఉందన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల మానసిక, శరీర ఆరోగ్యాలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం ద్వారా అమలువుతున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనుల దరిచేరేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అందిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి సమస్యలను తీర్చాలని, పరిష్కారానికి నోచుకోని వాటిపై సమగ్ర నివేదకలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజుతో పాటు ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛంద సంస్థల దరఖాస్తులు స్వీరణ...**

ప్రజాపక్షం/భద్రాచలం : గిరిజనుల బాగుకోసం పనిచేసే వివిధ స్వచ్ఛంద సంస్థల నుండి కొత్త ప్రాజెక్టులకై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనల దరఖాస్తులను ఫిబ్రవరి 15వ తేది వరకు ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ట్రైబల్.గవ్.ఇన్ పోర్టల్ ద్వారా సమర్పించాలని సూచించారు.

# పట్టుబడ్డ గంజాయి దహనం



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీసు స్టేషన్లలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన 216 కిలోల గంజాయిని పోలీస్ కమిషనర్ నేతృత్వంలో సోమవారం దహనం చేశారు. తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టెజ్ బర్నింగ్ ప్లాంట్‌లో గంజాయిని దహనం చేసినట్లు అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్ కుమార్ తెలిపారు. ఖమ్మం త్రీటౌన్, ఖానాపురం హవేలి, ఖమ్మం రూరల్, వేంసూరు, వి ఎం బంజరా, వైరా, ఎర్రుపాలెం, మధిర, బోనకల్లు, కారేపల్లి పోలీసు స్టేషన్లకు సంబంధించిన 18 కేసుల్లో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న, అమ్మకాలు జరిపిన సదరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి వారి నుంచి స్వాధీనం చేసుకుని సిజ్ చేసి ఆయా స్టేషన్లలో నిల్వ ఉంచిన గంజాయిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట టాస్క్‌ఫోర్స ఏసిపి రవి, సిసిఆర్‌బి సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు ఉన్నారు.

# రూ. 91 లక్షలకు ఐపి దాఖలు

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** వరుసగా దివాళా పిటిషన్లు దాఖలవుతున్న నేపథ్యంలో సోమవారం మరో దివాళా పిటిషన్ (ఐపి) దాఖలైంది. ఖమ్మంజిల్లా తిరుమలాయపాలెం మండలం పాపాయిగూడెం గ్రామానికి చెందిన పంచకర్ల వీరాంజనేయులు, పంచకర్ల దుర్గాప్రసన్నలు ట్రాన్స్ పోర్టు వ్యాపారం చేసేవారు. ఈ వ్యాపారానికి అధిక వడ్డీలకు అప్పులు చేశామని తీర్చే మార్గం కానరాక దివాళా పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. బంధువులు, ప్రైవేటు వ్యక్తుల వద్ద రూ. 91,30,000 లకు ఖమ్మం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటిషన్ వేసి 51 మంది రుణ దాతలను ప్రతివాదులుగా పేర్కొన్నారు. తనను దివాళా దారునిగా ప్రకటించాలని ఆయన కోరారు.

# హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు ఆదర్శప్రాయం




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో అమెరికాలో ఉంటున్న మద్దినేని రవి, వారి మిత్ర బృందం పెద్ద మునగాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి రెండు లక్షల రూపాయలను అదనపు కలెక్టర్ పి. శ్రీజ చేతుల మీదుగా అందజేశారు. పెద్ద మునగాల గ్రామానికి చెందిన తడికమళ్ల నాగేశ్వరరావు, స్వాతి దంపతుల కుమారుడు మనీష్, మనోజ్ లు పుట్టుకతోనే శారీరక వైకల్యంతో బాధపడుతున్నారన్న విషయాన్ని పత్రికల ద్వారా తెలుసుకున్న అమెరికాలో ఉంటున్న మద్దినేని రవి (మద్దినేని ప్రసాదరావు, కమల కుమారుడు), వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయలను హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దినేని ప్రసాదరావు, కమల దంపతులు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సిరిపురపు రమణారావు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌జీవోస్ నూతన కమిటీకి కలెక్టర్ అభినందన



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** టిఎన్‌జీవోస్ యూనియన్ ఖమ్మంజిల్లా నూతన కమిటీని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. సోమవారం టిఎన్‌జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను, అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిఎన్‌జీవోస్ నూతన కమిటీని కలెక్టర్ అభినందించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను శాలువలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి సహకరించాలని కలెక్టర్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కోశాధికారి వల్లపు వెంకన్న, వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, కరణ్‌సింగ్, మహిళా వైస్ ప్రెసిడెంట్ లలితకుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్రశేఖర్, ఏలూరి హరికృష్ణ, కోణార్, మహిళా జాయింట్ సెక్రటరీ శీలం రాధికారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, పబ్లిసిటీ కార్యదర్శి యర్రమళ్ల శ్రీనివాస్, ఖమ్మం నగర కమిటీ బాధ్యులు శంకర్, నెల్లూరి రవి, పవన్, ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు లింగమూర్తి, మధిర యూనిట్ అధ్యక్షులు గుర్రం శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులపై అవగాహన



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ హైదరాబాద్ వారి ఆదేశానుసారం సోమవారం సత్తుపల్లి పట్టణంలో సింగరేణి ఏరియా మరియు బస్ స్టాండ్ దగ్గర పనిచేస్తున్న వర్కర్లకు, లారీ డ్రైవర్లకు, యువతకు మొబైల్ ఎల్‌సిడి వెహికల్ ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్, సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐసిటిసి కౌన్సిలర్ జి. కుబేరుడు, డి. సురేషు, లాబ్ టెక్నీషియన్, జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ అవుట్రిచ్ వర్కర్ వీణ పాల్గొన్నారు.